జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం | 29 | ఆగస్టు | 2025 ◆ పేజీలు : 7



## లోతట్టు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ



భద్రాచలం, ఆగస్టు 28, ప్రజా జ్యోతి : ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా భద్రాచలం వద్ద నీటిమట్టం క్రమేపి పెరుగుతుం దని, గోదావరి పరివాహక లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీసుశాఖ

మిగతా 2 లో...

## మరోసారి ఉధృతంగా గోదావరి

- వేగంగా పెరుగు తున్న నీటిమట్టం



2 లో...

తెలంగాణలో పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యే ల పై చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు అసెంబ్లీ స్పీకర్ కి ఆదేశాలను జారీ చేసిన సమయంలో పార్టీ ఫిరాయింపులు చేసిన ఎమ్మెల్యేల పదవులకు ఎప్పుడు ఏమవుతుందో అని అసెంబ్లీ స్పీకర్ చర్యలు తీసు కుంటారా లేదా నోటీసులు జారీ చేస్తారా లేదా అని రాష్ట్రంతోపాటు చర్ల మండలంలో కూడా మండల వాసులు చర్చించు కుంటున్నారు. ఒకవేళ అసెంబ్లీ స్పీకర్ పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యల్లో భాగంగా నోటీసులు ఇచ్చి అనర్హత వేటు వేసి నట్లయితే భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు కూడా అనర్హత వేటును ఎదుర్కోవాల్సిన పరిస్థితి. ఆ పరిణామా లతో ఉప ఎన్నికలు వచ్చే అవకాశం ఉంటుంది. అలాంటి పరిస్థితులే కనుక వచ్చినట్లైతే ఓటరు మదిలో ఏమి ఉన్నది అని సర్వత్రా మండలంలో చర్చించుకుంటున్నారు. ఒకపక్క అసెంబ్లీ స్పీకర్ అనర్హత వేటు వేయకముందే కొందరు ఎమ్మెల్యేలు తమ రాజీనామాలను స్వతహాగా చేసేందుకు మొగ్గు చూపుతున్నారు అని వినికిడి .ఏది ఏమైనా ఉప ఎన్నికల కనుక వచ్చిన ట్లయితే ఎలా ఎదుర్కోవాలి అని అన్ని పార్టీలు ఎదురు చూస్తున్నాయి.

● చర్ల, ప్రజాజ్యోతి

# ఓటరు... నీ ఓటు ఎటు?




2 లో..



## ఉపాధి అవకాశాల పెంపు కోసమే మోడల్ డెమో ఫాం

- ఖాళీగా ఉన్న భూముల్లో కూరగాయ, వాణిజ్య పంటలు సాగుచేసుకోవాలి
- కలెక్టర్ జితేష్ వి పాటిల్

బూర్గంపహాడ్, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి): అదనపు ఆదాయం, ఉపాధి అవ కాశాలు పెంచడం కోసం మోడల్ డెమో ఫాం రూపొందిస్తున్నామని జిల్లా కలె క్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం మండల పరిధిలోని జింకల గూడెం గ్రామం వద్ద అధికారులకు మోడల్ డెమో ఫాం గురించి వివరించి కెనాల్ సమీపంలోని నీటిపారుదలశాఖ భూమిలో ఈ మోడల్ డెమో ఫాం నూతనంగా ఏర్పాటు చేయడానికి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ మోడల్ డెమో ఫాంలో కూరగాయల సాగు, మట్టితో ఇటుకల తయారీ యూనిట్, వెదురు, వాక్కాయ కంచె, క్వాయిల్ యూనిట్ షెడ్, సోలార్ డ్రైవర్ ఏర్పాటు చేయడంతో పాటు మునగ చెట్లు పెంచేలా ప్రణా ళికలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ మోడల్ డెమో ఫాం రైతు లకు మాత్రమే కాకుండా మహిళలకు కూడా ఉపాధి అవకాశాలు కల్పిం చడం, సరికొత్త వ్యవసాయ పద్ధతులు పరిచయడం చేయడం ద్వారా అదనపు ఆదాయ వనరులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. సొరకాయ, దోస కాయ, బీరకాయ, కాకరకాయ, మునగతో పాటు

మిగతా 2 లో...

## 30 మంది మావోయిస్టు లొంగుబాటు

- లొంగిపోయిన మావోయిస్టులపై 81 లక్షలు రివార్డు.




చర్ల, ఆగష్టు 28,(ప్రజా జ్యోతి ): తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ బీజాపూర్ లో భారత ప్రభుత్వం నక్సల్ నిర్మూలన విధానం కింద బీజాపూర్ జిల్లాలో నిర్వహిస్తున్న నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ మరో పెద్ద విజయాన్ని సాధించింది. డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డి ఆర్ జి ), డిస్ట్రిక్ట్ పోలీస్ ఫోర్స్, ఎస్ టి ఎఫ్ కోబ్రా , సి ఆర్ పి ఎఫ్ దళాల ఉమ్మడి ప్రయత్నాలతో పాటు ఛత్తీస్ గఢ్ ప్రభుత్వం నియాద నెల్నార్ యోజన పునరావాసం

మిగతా 2 లో...

- 20 వేలు విలువ గల నిత్యవసర వస్తువులు పంపిణీ
- ఐటిడిఎ పి ఓ బి రాహుల్ చేతుల మీదుగా కారుణ్య అనాధ ఆశ్రమం కు అందుచేత
- మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినంద నీయం
- ఐటిడిఎ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి రాహుల్



భద్రాచలం టౌన్, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి): మదర్ థెరిస్సా జయంతిని పురస్కరించుకొని మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భద్రాచల పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీలో గల కారుణ్య అనాధ ఆశ్రమంలోని పిల్లలకు 20,000 వేల రూపాయల విలువగల నిత్యవసర వస్తువులను భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి రాహుల్ చేతులమీదుగా పిల్లలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఆఫీసర్ బి రాహుల్ మాట్లాడుతూ తల్లి తండ్రులు లేని పిల్లలను చేరదీసి ఆశ్రయం కల్పిస్తూ, విద్యాబుద్ధులు నేర్పుతున్న ఆశ్రమ నిర్వాహకులను సునీల్ ను అభినందించారు. అలాగే ఈ అనాధ పిల్లల కోసం 20,000 వేల రూపాయలు విలువగల నిత్యవసర వస్తువులు పంపిణీ చేసినందుకు ట్రస్ట్ నిర్వాహకులను అభినందించారు. అలాగే ఏజెన్సీలో మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయం అన్నారు .ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మెన్ కొప్పుల.మురళి మాట్లాడుతూ కెనడాలో ఉంటున్న నా స్నేహితురాలు

మిగతా 2 లో...

## లోతట్టు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి...)

ఇతర శాఖల సమన్వయంతో ముందస్తు చర్యలు చేపడుతుందన్నారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయని, ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకల వద్దకు వీడియోలు, సెల్ఫీల కోసం వెళ్లి ప్రమాదాలకు గురికావద్దని సూచించారు. వాహనదారులు ప్రయాణాలు చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని, ఎవరైనా విపత్కర పరిస్థితుల్లో ఉంటే వెంటనే 100కు డయల్ చేయాలని సూచించారు.

## మరోసారి ఉధృతంగా గోదావరి

- **వేగంగా పెరుగుతున్న నీటిమట్టం.**

**భద్రాచలం, ఆగస్టు 28,ప్రజాజ్యోతి :** భద్రాచలం వద్ద గోదావరి వరద ప్రవాహం మరోసారి పెరిగింది. ఇటీవల కాలంలో భద్రాచలం వద్ద గోదావరి వరద ప్రవాహం రెండు ప్రమాద హెచ్చరికలు దాటి ప్రవహించి మూడో ప్రమాద హెచ్చరికకు చేరువలో 52.90 అడుగుల వరకు వచ్చింది. ఆ తర్వాత తగ్గుముఖం పట్టడంతో గత రెండు రోజులుగా ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు వరదనీరు వచ్చి గోదావరిలో చేరడంతో భద్రాచలం వద్ద గోదావరి వరద ప్రవాహం క్రమక్రమంగా పెరుగుతోంది. ఉదయం 8 గంటలకు 34.90 అడుగులు, 12 గంటలకు 37.70 అడుగులకు చేరుకుంది. సాయంత్రం 5 గంటలకు 38.60 అడుగులు, 6 గంటలకు 38.60 వద్ద ప్రస్తుతం గోదావరి ప్రవహిస్తోంది. గంట గంటకు గోదావరి వరద ప్రవాహం పెరుగుతుండటంతో భద్రాచలం వద్ద గోదావరి వరద ఉధృతంగా ప్రవహిస్తోంది. గోదావరి వరద ఉధృతంగా ప్రవహిస్తుండటంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తం చేసింది. ఇప్పటికే ఎస్పీ గోదావరి పరివాహక ప్రాంత ప్రజలకు పలు సూచనలు చేశారు. రాత్రికి గోదావరి మరింత పెరిగే అవకాశం ఉందని సీడబ్ల్యూసీ, ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారు.

## ఉపాధి అవకాశాల పెంపు కోసమే

(మొదటి పేజీ తరువాయి...)

వాణిజ్య పంటలైన పట్టుపరిశ్రమ, మలబార్ వేప, వెదురు తదితర పంటలకు కావాల్సిన సబ్సిడీని ప్రభుత్వం అందిస్తుందని, ఈ భూములను ప్రభుత్వ అనుమతి లేకుండా ఎవరైనా ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కేఆర్కే ప్రసాద్, ఈజీఎస్ ఏపీవో విజయలక్ష్మి, ఎంపీవో బాలయ్య, ఆర్ లు నర్సింహారావు, వీర్రాజు, ఐకేపీ ఏపీఎం హేమంతిని, సెక్రటరీ భవానీ, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

## 30 మంది మావోయిస్టు లొంగుబాటు

(మొదటి పేజీ తరువాయి...)

లొంగుబాటు విధానం ద్వారా ప్రభావితమై, 30 మంది మావోయిస్టులు బుధవారం లొంగిపోయారు. డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (దంతేవాడ రేంజ్) కమలోచన్ కశ్యప్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ (క్రిపు సెక్టార్, బీజాపూర్) బి .ఎస్ . నేగి, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (బిజాపూర్) డాక్టర్ జితేంద్ర కుమార్ యాదవ్, కమాండెంట్ 199 బెటాలియన్ (క్రిపు) ఆనంద్ కుమార్, కమాండెంట్ 170 బెటాలియన్ (క్రిపు) సర్కార్ రాజా రామన్, కమాండెంట్ 85 బెటాలియన్ (క్రిపు) సునీల్ కుమార్ రాహి, కమాండెంట్ 202 కోబ్రా అమిత్ కుమార్ మరియు ఇతర సీనియర్ అధికారుల సమక్షంలో లొంగిపోయారు.లొంగిపోయిన 30 మంది మావోయిస్టులలో వివిధ ముఖ్యమైన పదవుల్లో క్రియాశీల సభ్యులు ఉన్నారు, వీరిలో నార్త్ బస్తర్ డివిజన్ కింద కెకె (కిస్కోడో కుయెమ్) సబ్ డివిజన్ బ్యూరో ఇంచార్జ్ (డివిసిఎం), కంపెనీ నంబర్ రెండు సభ్యులు, ప్లాటూన్ ఏరియా కమిటీ సభ్యులు, జనతాన సర్కార్ వైస్ ప్రెసిడెంట్లు సభ్యులు, మిలీషియా ప్లాటూన్ సభ్యులు , డిఎకెఎంఎస్ సభ్యులు ఉన్నారు. వీరిలో చాలా మంది తలలపై లక్షల రూపాయల బహుమతులు ఉన్నాయి సంవత్సరాలుగా మావోయిస్టు కార్యకలాపాలలో చురుకుగా ఉన్నారు. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం అమలు చేసిన నక్సల్ నిర్మూలన విధానం 2025 నియాద నెల్నార్ యోజన మావోయిస్టులు హింస మార్గాన్ని విడిచిపెట్టి జన జీవనం స్రవంతి లో చేరడానికి ప్రేరణనిచ్చాయి. ఈ విధానం కింద, లొంగిపోయిన మావోయిస్టులకు ఆర్థిక సహాయం, విద్య, ఉపాధి మరియు పునరావాస సౌకర్యాలు అందించబడుతున్నాయి. దీనితో పాటు, నక్సల్ హింసతో ప్రభావితమైన ప్రజలకు పునరావాస ఏర్పాట్లు కూడా చేయబడుతున్నాయి. బీజాపూర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేంద్ర కుమార్ యాదవ్ మాట్లాడుతూ, "ప్రభుత్వ పునరావాస విధానం, నియాడ నెల్నార్ పథకం నక్సల్ ప్రభావిత ప్రాంతాలలో శాంతి అభివృద్ధికి గణనీయంగా దోహదపడ్డాయి అని సమాజంలో గౌరవప్రదమైన జీవితాన్ని గడపడానికి హింస మార్గాన్ని విడిచిపెట్టి లొంగిపోవాలని మావోయిస్టులకు మేము విజ్ఞప్తి చేస్తున్నాము అని అన్నారు . లొంగుబాటు ప్రక్రియలో, మావోయిస్టులను ప్రభుత్వ విధానాలు అభివృద్ధి పథకాలతో ఆకట్టుకున్నారని చెప్పారు. సంస్థలో పెరుగుతున్న అసంతృప్తి హింసాత్మక కార్యకలాపాలతో విసిగిపోయిన చాలా మంది మావోయిస్టులు లొంగిపోవాలని నిర్ణయించుకున్నారు అని లొంగిపోయిన మావోయిస్టులకు పోలీసులు భద్రతా దళాలు ప్రోత్సాహకాలను అందిస్తూ వారికి పునరావాస ఏర్పాట్లు అందిస్తామని పోలీస్ అధికారులు తెలియచేసారు .

# ఓటరు... నీ ఓటు... ఎటు...

**చర్ల , ఆగష్టు 28, (ప్రజా జ్యోతి ):** తెలంగాణలో పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యే ల పై చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు అసెంబ్లీ స్పీకర్ కి ఆదేశాలను జారీ చేసిన సమయంలో పార్టీ ఫిరాయింపులు చేసిన ఎమ్మెల్యేల పదవులకు ఎప్పుడు ఏమవుతుందో అని అసెంబ్లీ స్పీకర్ చర్యలు తీసుకుంటారా లేదా నోటీసులు జారీ చేస్తారా లేదా అని రాష్ట్రంతోపాటు చర్ల మండలంలో కూడా మండల వాసులు చర్చించుకుంటున్నారు. ఒకవేళ అసెంబ్లీ స్పీకర్ పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యల్లో భాగంగా నోటీసులు ఇచ్చి అనర్హత వేటు వేసినట్లయితే భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు కూడా అనర్హత వేటును ఎదుర్కోవాల్సిన పరిస్థితి. ఆ పరిణామాలతో ఉప ఎన్నికలు వచ్చే అవకాశం ఉంటుంది అలాంటి పరిస్థితులే కనుక వచ్చినట్లైతే ఓటరు మదిలో ఏమి ఉన్నది అని సర్వత్రా మండలంలో చర్చించుకుంటున్నారు. ఒకపక్క అసెంబ్లీ స్పీకర్ అనర్హత వేటు వేయకముందే కొందరు ఎమ్మెల్యేలు తమ రాజీనామాలను స్వతహాగా చేసేందుకు మొగ్గు చూపుతున్నారు అని వినికిడి .ఏది ఏమైనా ఉప ఎన్నికల కనుక వచ్చినట్లయితే ఎలా ఎదుర్కోవాలి అని అన్ని పార్టీలు ఎదురు చూస్తున్నాయి . అటు అధికార పార్టీ అయితే ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని సంక్షేమ పథకాలను కూడా ప్రజలకి అందిస్తున్నామని చెబుతూ అదే ధైర్యంతో ఒకవేళ అనర్హత వేటు పడితే భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు కూడా ఒకవైపు గెలుపు పై ధీమాగా ఉంటూ మరొకవైపు ఓటరు మహాశయుడు ఓటు ఎటు వేస్తాడు అని ఒకింత ఆలోచనలో కూడా ఉన్నారు అని మండల వాసులు చర్చించుకుంటున్నారు. సంక్షేమ పథకాలు అందిస్తున్నప్పటికీ అక్కడక్కడ కొంతమందికి ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు అందకపోవడంతో ఓటు అధికార పార్టీకి వేస్తారా లేదా అని మండల వాసులు అనుకుంటున్నారు .అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ కూడా తమ గెలుపుకు అడుగులువేస్తూ ప్రణాళికను సిద్ధం చేసుకుంటున్నారు అని బిఆర్ఎస్ శ్రేణులు గత తొమ్మిదేళ్ల కెసిఆర్ ప్రభుత్వానితో రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బేరీజు వేస్తూ పథకాలను, లబ్ధిదారులను అప్పటి అభివృద్ధిని వాటి వ్యత్యాసాలను ప్రజలకు అర్థమయ్యేలా చెప్పి బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపుకు తమ ప్రయత్నాల్ని మొదలు పెడుతున్నారని చర్ల మండలంలో అనుకుంటున్నారు. అంతేకాకుండా లబ్ధిదారులకు అందవలసిన పథకాలను వారికి అందే విధంగా ప్రభుత్వంపై పోరాటాలు కూడా చేస్తూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం కూడా జరుగుతుంది అని ఖచ్చితంగా మా అభ్యర్థి గెలుస్తారని నమ్మకంతో బీఆర్ఎస్ శ్రేణులు ఉన్నారని మండలంలో చర్చించుకుంటున్నారు . కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు దీటుగా మండలంలో ఉన్న బిజెపి పార్టీ కూడా గెలుపుకు ప్రణాళికను సిద్ధం చేసుకుంటూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి నిధులను ఇచ్చేది కేంద్రంలో ఉన్న బిజెపి సర్కార్ అని అది నరేంద్ర మోడీ అని కేంద్ర ప్రభుత్వంలో మేము ఉన్నాము కనుక రాష్ట్ర ప్రభుత్వానికి అనేక రకాలుగా అభివృద్ధి చెందటానికి బిజెపి పార్టీ దోహదపడుతుందని అటు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు సరి సమానంగా తమ అభ్యర్థి గెలుపుకు కృషి కూడా చేస్తున్నారని దానికి తగ్గట్టు ప్రణాళికలు కూడా సిద్ధం చేసుకుంటున్నారని మండల వాసులు అనుకుంటున్నారు. మండలంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ ,బిజెపి పార్టీలే కాదు మేము కూడా తమ సత్తాను ఉపఎన్నికలో చూపిస్తాము అని బీఎస్పీ,వామపక్ష పార్టీలు కూడా బరిలో దిగేందుకు తమ ఓటర్ల నాడిని పరీక్షించేందుకు సిద్ధమవుతున్నట్లు ప్రజలకు అర్థమయ్యేటట్లు చెప్పే ప్రయత్నాలను కూడా ఒకింత చేస్తుందని మండలంలో అనుకుంటున్నారు. ఏది ఏమైనాప్పటికీ ఒకవేళ ఉప ఎన్నిక వచ్చినట్లయితే జరగబోయే ఎన్నికలో కాంగ్రెస్ గెలవదు అని ప్రతిపక్షాలు అంటూ ఉంటే కాంగ్రెస్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలతో ఖచ్చితంగా గెలుస్తామని అటు అధికారపార్టీ కూడా నమ్మకంగ ఉన్నది అని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చర్చించుకుంటున్నారు . ఉప ఎన్నిక ఎప్పుడు జరిగినా ఓటరు మదిలో ఏమున్నదో అని ఓటరు నీ ఓటు ఎటు అని అన్ని పార్టీలతో పాటు మండలవాసులు సర్వత్ర ఉత్కంఠతో ఎదురు చూస్తూ వేచి చూడాల్సిందే.



## రైతులకు సరిపడా యూరియా అందించాలి - సిపిఐ పార్టీ ధర్నా




**దమ్మపేట,ఆగష్టు 28 (ప్రజాజ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగానికి సరిపడా యూరియా సరఫరా చేయాలని సిపిఐ అనుబంధ రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమంలో భాగంగా మండలంలోని రైతులందరికీ యూరియా అందించాలని దమ్మపేట తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కార్యాలయ సిబ్బంది బి నాయక్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ,జిల్లా సమితి సభ్యులు సుంకిపాక ధర్మ మాట్లాడుతూ దమ్మపేట మండలంలో వ్యవసాయం చేస్తున్న రైతుల అందరికి సకాలంలో యూరియా సరఫరా చేయాలని, లేని పక్షంలో పంటలు పండక రైతులు నష్టపోతారని , అప్పులు చేసి సాగు చేసే రైతులకు యూరియా అందకపోవడంతో దిగుబడి సన్నగిల్లి భారీ స్థాయిలో నష్టపోయి అప్పుల ఊబిలో కూలికిపోయే పరిస్థితి ఏర్పడుతుందని, తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి సరిపడా పది లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం,ఇప్పటివరకు కేవలం 5.32 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేసి చేతులు దులుపుకుందని, దీంతో రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని రైతుల ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రైతు సంఘం నాయకులు ఎస్ కే జాన్బి, యార్లగడ్డ మణికంఠ, ఉమాకాంత్ గాజుబోయిన కృష్ణవేణి, నక్క నాగమణి నల్ల ప్రసాద్, సత్యనారాయణ ,వెంకమ్మ సరిత, సత్యవతి ఉన్నారు.


## అనాధలకు అండగా చిన్నారులకు తోడుగా

(మొదటి పేజీ తరువాయి...)

నల్లగట్ల రాధ , నల్లగట్ల వెంటరామయ్య లా వారి ఆర్థిక సహకారంతో కారుణ్య అనాధ పిల్లల ఆశ్రమంలోని పిల్లలకు 20వేల రూపాయల విలువగల నిత్యవసర వస్తువులు పంపిణీ చేసామని తెలిపారు. పిల్లల కోసం ఆర్థిక సహాయం అందించిన నల్లగట్ల.రాధ , నల్లగట్ల. వెంట్రామయ్య దంపతులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. నేడు ప్రస్తుత సమాజంలో ఎవరిది వారు చూసుకుంటున్న పరిస్థితులలో కూడా కెనడాలో ఉంటూ అనాధ పిల్లలకు సహాయం అందించాలని అడగగానే వెంటనే వారి వంతు సహాయం అందించి అందరికి ఆదర్శంగా నిలిచారని అన్నారు ..భవిష్యత్తులో కూడా ఈ అనాధ పిల్లల ఆశ్రమానికి ట్రస్ట్ ద్వారా మా వంతు సహాయక సహకారాలు అందిస్తామని తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరు కూడా మీ వంతు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. పిల్లలందరూ ఇష్టం తో కష్టపడి చదివి మంచి స్థాయిలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ కొప్పుల మురళి ,ట్రస్ట్ నిర్వాహకులు నవీన్, వంశీ , సాయి కుమార్, బాబాజీ , చోళ ఇన్సూరెన్స్ మేనేజర్ బాలరాజు , భద్రాచలం ఆదివాసీ సమితి అధ్యక్షులు పూనెం.కృష్ణ దొర తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్వ్యూలు వాయిదా

- **వివరాలను గెస్ట్ ఫ్యాకల్టీ అభ్యర్థులకు ఫోన్ ద్వారా సమాచారం అందిస్తాం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. ఎన్. గోపి**



**అశ్వారావుపేట,ఆగస్టు 28, ప్రజాజ్యోతి:** నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న తెలుగు, ఇంగ్లీష్, ఎకనామిక్స్, హిస్టరీ పోస్టులకు ఈనెల 29వ తేదీ శుక్రవారం నిర్వహించనున్న ఇంటర్వ్యూలు భారీ వర్షాలు నేపథ్యంలో వాయిదా పడినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. ఎన్ .గోపి పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాళీగా ఉన్న పోస్టులకు అర్హత గల అభ్యర్థులు సెప్టెంబర్ 1 తేదీ సోమవారం వరకు దరఖాస్తు చేసుకోవడానికి గడువు కూడా పొడిగించినట్లు తెలిపారు .అభ్యర్థులను తమ పూర్తి బయోడేటాతో సర్టిఫికెట్స్ జిరాక్స్ జతచేసి అప్లికేషన్ సెప్టెంబర్ ఒకటో తేదీ సాయంత్రం నాలుగు గంటల లోపు సత్తుపల్లిలోని జేవిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అందించాలని తెలిపారు. ఇంటర్వ్యూ తదితర వివరాలను అప్లై చేసుకున్న అభ్యర్థులకు ఫోన్ ద్వారా సమాచారం అందిస్తామన్నారు.

## విద్య రంగా సమస్యలు పరిష్కరించడంలో

# కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం. పిడి ఎస్ యు

**గుండాల ప్రజా జ్యోతి 28.** తెలంగాణలో విద్యావ్యవస్థను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వి అన్నారు గురువారం గుండాల చేరుకున్న విద్యార్థి పోరుబాట యాత్ర ఉద్దేశించి ఆయన మాట్లాడారు గుండాల మండల కేంద్రంలోని పలు వీధులలో విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం సెంటర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థి పోరుబాటయాత్ర నిర్దేశించి ఆయన మాట్లాడుతూ హై స్కూల్ స్థాయి నుంచి యూనివర్సిటీ స్థాయి వరకు ప్రభుత్వ విద్య వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని ఆరోపించారు ఎన్నికల సమయంలో విద్య వ్యవస్థకు తమ ప్రభుత్వం వస్తే 15% కేటాయిస్తామని అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి మాట మార్చి మూడుసార్లు ప్రవేశపెట్టిన బడ్జెట్లో 7 శాతానికి మించకుండా విద్యా వ్యవస్థ కేటాయించారని మాట మార్చిన ముఖ్యమంత్రికి విద్యార్థులు యువజనలు బుద్ధి చెప్పాలన్నారు



ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయకుండా ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులు భర్తీ చేయకుండా శిథిలావస్థలో ఉన్న పాఠశాల కళాశాల భవనాలకు మరమ్మత్తులు చేయకుండా మంచి నీటి సౌకర్యం కల్పించకుండా కాలం గడుపుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి విద్యా వ్యవస్థను గాడిలో పెట్టాలని రాష్ట్రవ్యాప్తంగా మండల విద్యాశాఖ అధికారులను నియమించడంలో నాటి కెసిఆర్ ప్రభుత్వం చేసిన నిర్వాహకమే నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తుందని విద్య వ్యవస్థపై ముఖ్యమంత్రి స్పందించని యెడల ఆందోళ కార్యక్రమాలు ఉధృతం చేస్తామన్నారు పి డి ఎస్ యు జిల్లా నాయకులు మునిగిల శివప్రసాద్ బానోత్ నరేష్లు మాట్లాడుతూ గుండాల మండలంలో వసతి గృహాలకు మరమ్మత్తులు చేయాలని శిథిలావస్థలో ఉన్న గుండాల కాలేజ్ భవనాన్ని నూతన నిర్మాణం చేపట్టాలని కోరారు ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థులకు కొత్త మెనూ రూపొందించిన దానికి అనుకూలంగా మెనూ ప్రకారం కిరాణం అందించడం లేదని ఆరోపించారు మండలంలోని గురుకులాల్లో మరుగుదొడ్లు నిర్మించాలని ప్రతి పాఠశాలలో మరుగుదొడ్డి తో పాటు మంచి నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు గుండాలకు చేరుకున్న విద్యార్థి పోరుబాట యాత్రకు సంఘీభావంగా మాస్ లైన్ నాయకు లు మాచర్ల సత్యం ఈసం శంకర్ కొమరం శాంతయ్య బికోజి మంగయ్య లో పాల్గొని విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సాయి రామ్ చరణ్ సంధ్య అబ్దుల్ గని శ్రావణి సంధ్య హేమంత్ లోకేష్ విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.




## పినపాక జర్నలిస్టుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

- నూతన అధ్యక్షులుగా సత్ర పల్లి సారయ్య





**పినపాక, ఆగష్టు 28, (ప్రజాజ్యోతి):** పినపాక మండల పినపాక జర్నలిస్టుల సంఘం నుతన కమిటీని గురువారం ఎన్నుకోవడం జరిగింది. పినపాక మండల కేంద్రంలోని నూతన పినపాక జర్నలిస్టుల సంఘం కార్యాలయంలో "గౌరవ సలహాదారు" యాగమాటి గంగాధర్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశంలో నూతన పినపాక జర్నలిస్టుల సంఘం ఎన్నిక గురించి తీర్మానించడం జరిగింది. కమిటీ సభ్యుల నిర్ణయం ప్రకారం ఏకగ్రీవంగా పినపాక జర్నలిస్టుల సంఘం కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ ఒక సంవత్సరం పాటు కొనసాగుతుందని కమిటీ సభ్యులు తీర్మానించారు. గౌరవ అధ్యక్షులుగా కొత్త దామోదర్ గౌడ్,(నేటి గద్దర్)నూతన కమిటీ అధ్యక్షులుగా సత్రపల్లి సారయ్య,(ప్రజాజ్యోతి)ప్రధాన కార్యదర్శి అత్తే లక్ష్మణ్,(విజయక్రాంతి)ఉపాధ్యక్షులుగా వాగబోయినయినా సాంబశివరావు, (న్యూస్ 10) కోశాధికారిగా కన్నె రమేష్,(పీపుల్స్ జడ్జిమెంట్ )కమిటీ సభ్యులుగా గోడిశాల చంద్రం, (జనం సాక్షి)దొడ్డ శ్రీను, (మెట్రో) పడాల రాము, (టైమ్ టుడే)లను నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## తిమ్మిరిగూడెం లో వైద్య శిబిరం




**చర్ల, ఆగష్టు 28(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో గురువారం సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న తిమ్మిరిగూడెం గ్రామంలో డాక్టర్ నగేష్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది.ఈ వైద్య శిబిరంలో జ్వరంతో బాధపడుతున్న ఐదుగురికి ఆర్ డి టి మలేరియా పరీక్షలు చెయ్యడం జరిగింది. వారికి మలేరియా లేదు అని పరిక్షలలో రావటంతో వారికి మాములు జ్వరం అని గుర్తించి మందులు ఇవ్వడం జరిగింది.ఈ ఆరోగ్య శిబిరంలో సాధారణ వ్యాధులకు కూడా మందులు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భగా డాక్టర్ నగేష్ మాట్లాడుతూ జ్వరాలు వస్తే అశ్రద్ధ చెయ్యకుండా పీ హెచ్ సి కి రాగలరు అని పీ హెచ్ సి లో అన్ని రకాల పరీక్షలు అందుబాటులో ఉన్నాయని చెప్పడం జరిగింది.సురక్షితమైన సుఖప్రసవం కొరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తప్పకుండా రావలెను అని చెప్పడం జరిగింది.అలాగే వర్షా కాలం కాబట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీళ్లు నిల్వలేకుండా చూసుకోవలని దోమ తెరలను వినియోగించుకోవలనిఎల్లపుడు పరిశుభ్రమైన నీటిని తీసుకోవాలని చెప్పడం జరిగింది.ఈ వైద్య శిబిరం లో డాక్టర్ నగేష్ మెడికల్ ఆఫీసర్,బాబురావు హెచ్ ఈ ఓ,వీరమ్మ ఏ ఎన్ ఎమ్,సుబ్బారావు హెల్త్ అసిస్టెంట్ ,రమాదేవి ఆశా కార్యకర్త,తదితరులు పాల్గోనడం జరిగింది.

## యూరియా సరఫరా పెంచి రైతులకు అందించాలి సిపిఐ



**గుండాల. ప్రజాజ్యోతి 28.** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీడియో సరఫరాను పెంచి సకాలంలో రైతులకు అందించాలని కోరుతూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ మండల కార్యదర్శి వాగబోయిన రమేష్ మాట్లాడు తు రాష్ట్రంలో రైతులు ఏరియా కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వాలు స్పందించి ఏరియా సరఫరా చేయాలన్నారు సహకార సొసైటీల ముందు రైతులు పడిగాపులు కాసి ఏరియా కోసం నాన్న ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి యూరియా సరఫరాను పెంచి రైతుకు అందించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బచ్చలి రామయ్య దశరథ్ గడ్డం వంశీ ఎస్ కే షాహిద్ నరసయ్య బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎరువులు అందేలా చూడాలి

- సిపీఐ రైతు సంఘం డిమాండ్.
- మండల తాసిల్దార్ శ్రీనివాస్ కి వినతిపత్రం అందజేత

**చర్ల, ఆగష్టు 28(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో గురువారం మండల తాసిల్దార్ శ్రీనివాస్ కి ఎరువుల కొరతపై సిపిఐ పార్టీ వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చర్ల మండలంలో వరి ,పత్తి ,మిర్చి ,మొక్కజొన్న, ఆకు కూరలు కూరగాయలు ఇతర పంటలు సాగుచేసుకుంటున్న రైతులకు ఎరువులు సకాలంలో సరిపడా సరఫరా చేయకపోవడం వల్ల రైతులు నష్ట పోతున్నారని అప్పులు చేసి సాగు ప్రారంభించిన రైతులకు సకాలంకో ఎరువులు అందించకపోవడంలో దిగుబడి సన్నగిల్లి భారీ స్థాయిలో నష్టపోయి అప్పుల ఊబిలో కూరుకుపోయే పరిస్థితి ఏర్పడుతుందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు ఆంద్రు వామన రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి సరిపడా 10 లక్షల మెట్రిక్ టన్నుల సరఫరా చేస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు కేవలం 5.32లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేసి చేతులు దులుపుకుంది అని అన్నారు .దీంతో రాష్ట్రంలో ఎరువుల కొరతతో రైతన్నలు ఆందోళనకు గురవుతున్నారని తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి మండల రైతాంగానికి సరిపడా ఎరువులను సకాలంలో సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు అవినీతి పైరవీలు దళారి వ్యవస్థలను అదుపుచేసి ప్రతి రైతుకు ఎరువుల అందించాలని అదేవిధంగా పూర్తి సబ్సిడీతో పురుగుల మందులు వ్యవసాయ పరికరాలు అందించాలని ఏ ఐ కె ఎస్ అనుబంధ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర సమితి పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా మండల తాసిల్దార్ కార్యాలయ వద్ద వినతి పత్రాలు అందిస్తున్నామని అన్నారు . ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడ్డగర్ల తాతాజీ వివిధ డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని చర్ల మండల తాసిల్దార్ శ్రీనివాస్ కి అందించారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నూప పోతయ్య, సహాయ కార్యదర్శులు కోటి ముత్యాలరావు ,చల్లా లక్ష్మీనారాయణ, కోడి రెక్కల రాజారావు ,నరసింహారావు, మహేష్ ,రమణ ,రామారావు ,సత్యనారాయణ, వీరబాబు, నాగేశ్వరావు, తేజ వెంకటేశ్వరరావు, బాబురావు ,గోపాలకృష్ణ ,వసంత్ పాల్గొన్నారు.



## జాతీయ లోక్అదాలత్ ను

# విజయవంతం చేయాలి

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్

**కొత్తగూడెం క్రైమ్, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి):** సెప్టెంబర్ 13వ తారీకున జరగనున్న జాతీయ లోక్అదాలత్ ను విజయవంతం చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ పేర్కొన్నారు. గురువారం స్థానిక జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మీటింగ్ హాలులో కోర్ట్ కానిస్టేబుల్స్ లతో జరిగిన సమీక్ష సమావేశంలో ఎం. రాజేందర్ పాల్గొని, రాజీకాదగిన పెండింగ్ క్రిమినల్ కేసులు, ఇ – పిటి కేసుల వివరాలను ఠాణాల వారిగ అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి అందరు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ సారి జరిగే జాతీయ లోక్ అదాలత్ లో అత్యధిక కేసులను పరిష్కరించడం ద్వారా జిల్లాను ఉన్నత స్థానంలో తీసుకురావడం కోసం పోలీస్ అధికారులు కృషి చేయాలని అన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎం. రాజమల్లు, లైజన్ ఆఫీసర్ ఘని, కోర్టు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.





## ఉప్పొంగిన కిన్నెరసాని



**గుండాల ప్రజా జ్యోతి. 28.** ఎగువన కురిసిన భారీ వర్షానికి కిన్నెరసాని వాగు పొంగి ప్రవహిస్తుంది మండలంలో కథ నాలుగు రోజులుగా వర్షాలు కురుస్తున్నప్పటికీ కిన్నెరసాని పెద్దగా రాలేదు ఎగువన భారీ వర్షం కొయ్యడంతో గురువారం పొంగి ప్రవహిస్తుంది. దీంతో ఉండాల నుండి కడవటంచ రహదారి మధ్యలో గల కిన్నెరసాని వంతెన నుండి పొంగి ప్రవహించడంతో రాకపోకలు నిలిచాయి కిన్నెరసాని వాగుపై లో లెవెల్ పిచ్చి కావడంతో బ్రిడ్జి పైనుండి సుమారు ఆరడుగుల వరద పోయి ఉంటుందని ప్రజలు అంటున్నారు వంతెన పై వరద పొంగడంతో పొడవటంచ పాల గూడెం నాగారం దొంగ తోవు తదితర గ్రామాలకు రాకపోకలు ఇబ్బందిగా మారింది ఇదే వాగుపై హై లెవెల్ వంత నిర్మించాలని అనేకసార్లు ఆ గ్రామాల ప్రజలు ఆందోళనలు విన్నపాలు చేశారు.

## భారీ వర్షాలకు బయటకు రావద్దు : సీఐ రవీందర్



**గుండాల. ప్రజా జ్యోతి 28.** భారీ వర్షాల దృశ్య అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని కుండాల సీఐ రవీందర్ అన్నారు పోలీసులు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఏ సాయం కావాలన్నా చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు గురువారం ఇరిగేషన్ ఏఈ పృథ్వి తో కలిసి గుండాల కొడవటంచ రహదారిపై గల కిన్నెరసాని వాగు వద్దకు వెళ్లి పరిశీలించారు భారీ వర్షాలకు పొంగుతున్న వాగులు గొర్రెలు చెరువులు కుంటల వద్దకు ప్రజలు ఎవరు వెళ్లకూడదని ఆయన సూచించారు అధికారుల సూచనలు సహకరిస్తూ పోలీసులు సహకరించాలని ఆయన కోరారు రైతులు పొలాల్లో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తగా ఉండాలని కోరారు చెరువులు కుంటలు నిండి ప్రవహిస్తున్న దృశ్య తెగే ప్రమా దం ఉంటే జాగ్రత్తగా ఉండాలన్నారు చెట్ల కింద శిథిలావస్థలో ఉన్న భవనాల కింద విద్యుత్ స్తంభాల కింద ఉండరాదని కోరారు ప్రజలు భారీ వర్షాల కారణంగా జాగ్రత్తగా ఉండి అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్ళవద్దని విజ్ఞప్తి చేశారు.

# రహదారుల సమస్యను పరిష్కరించండి

- సిపిఎం మండల కార్యదర్శి మచ్చ రామ రావు



**చర్ల, ఆగష్టు 28(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో గురువారం సిపిఎం బృందం సత్యనారాయణపురం గ్రామం లో సమస్యలపై సర్వే నిర్వహించారు, ఈ సందర్భంగా వారు బురదమయంగా ఉన్న రోడ్లను పరిశీలించారు, గిరిజన నివాస ప్రాంతంలో రోడ్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, గ్రామ పంచాయతీలకు నిధులు లేవనే పేరుతో శానిటేషన్ పడకేసిందన్నారు, గ్రామం లో విష జ్వరాలు విజృంభించాయని వెంటనే నివారణ చర్యలు చేపట్టాలని కోరారు, అదేవిధంగా పోడు భూములకు పెండింగ్ లో ఉన్న పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు, పోడు భూముల సాగు దారులకు త్రీ ఫేస్ విద్యుత్, సాగునీటి బోర్లు వేయిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను మరిచిందని అన్నారు . పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు, మండల కమిటీ సభ్యులు కారం నరేష్, తాటి నాగమణి, శాఖ కార్యదర్శి కుర్సం నాగేశ్వరరావు, సభ్యులు శ్యామల కాంతయ్య, లాగే లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనోత్సవంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగవద్దు

- ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు ఆదేశించిన ఎస్పీ రోహిత్ రాజు





**భద్రాచలం ,ఆగస్ట్ 28,ప్రజాజ్యోతి :** గణేష్ నవరాత్రుల సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భద్రాచలం వద్ద గోదావరి నదికి నిమజ్జనోత్సవానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ పటిష్టమైన ఏర్పాట్లను చేయడం జరుగుతుందని ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు.ఈ సందర్భంగా గోదావరి నది కరకట్ట వద్ద జరుగుతున్న నిమజ్జనోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు.అక్కడ ఉన్న అధికారులకు,సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తూ ప్రమాదకరంగా మారుతున్న క్రమంలో పరిసర ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.గోదావరి నదీ ప్రవాహాన్ని వీక్షించేందుకు కరకట్ట మీదకు ఎవరూ రాకూడదని సూచించారు.ముఖ్యంగా రాత్రి సమయాల్లో కరకట్ట మీద ఎవరైనా సంచరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులకు సూచించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కరకట్ట పరిసర ప్రాంతాల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చే యాలని తెలియజేశారు.నిమజ్జనోత్సవానికి గణేష్ ప్రతిమలను తీసుకొని వచ్చే ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు వారి సూచనలను పాటిస్తూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ,భద్రాచలం సీఐ నాగరాజు ,పంచాయతీ ఈఓ చెరుకూరి శ్రీనివాసరా వు , ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటర్ ముసాయిదాలో అభ్యంతరాలు ఉంటే తెలియజేయండి: ఎంపీడీవో సునీల్ కుమార్



**పినపాక, ఆగష్టు 28(ప్రజాజ్యోతి ):** పినపాక మండలము లోని 23 గ్రామ పంచాయితీలలో ఎన్నికల పోలింగ్ కేంద్రముల ముసాయిదా జాబితా ముసాయిదా ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని పిరపాక ఎంపీడీవో సునీల్ కుమార్ కోరారు. గురువారం ఆయన పినపాక మండల పరిషత్ కార్యాలయంలో మాట్లాడుతూ ఓటర్ ముసాయిదా జాబితాను మండల ప్రజా పరిషత్ నోటీసు బోర్డ్ నందు, గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద కూడా ప్రచురించామని తెలియజేశారు.పోలింగ్ కేంద్రముల ఏర్పాటు విషయములో , ముసాయిదా ఓటర్ల జాబితాల ఏమైనా అభ్యంతరములు ఉన్న ఈ నెల 30 వరకు సహాయ జిల్లా ఎన్నికల అధికారి కి లేదా మండల పరిషత్ అభివృద్ధి అధికారి మండల ప్రజా పరిషత్ పినపాక వారికి లిఖిత పూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరారు.

## బిఆర్ఎస్ నుండి సిపిఐ లోకి చేరికలు

**చర్ల , ఆగష్టు 28: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో గురువారం బిఆర్ఎస్ పార్టీ నుంచి సిపిఐ పార్టీలోకి 10 కుటుంబాలు చేరడం జరిగింది. సిపిఐ పార్టీలోకి చేరిన వారు పెదమిసులేరు పంచాయతీలోని. బెస్త కొత్తూరు. నుండి. మునిగిల రామారావు. జీడిగుంట బుల్లెబ్బాయి. దొడ్డి మల్లన్న. ల ఆధ్వర్యంలో బి ఆర్ఎస్ నుండి పది కుటుంబాలు తిరిగి సిపిఐ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గతంలో రాంప్రసాద్ తో ఉన్న పరిచయాల వలన ఆయన పిలిస్తే వెళ్ళగా మాపై మా అనుమతి లేకుండానే మా మెడలో బిఆర్ఎస్ కండువాలు వేసి సిపిఐ నుండి బిఆర్ఎస్ లో చేరినట్లు ప్రకటనలు ఇచ్చారు అని అందుకే మా కన్న తల్లి లాంటి సిపిఐ పార్టీలో కొనసాగాలి అని మేము తిరిగి బిఆర్ఎస్ నుండి సిపిఐ లో చేరుతున్నామని అన్నారు . సిపిఐ శాఖ కార్యదర్శిగా కొనసాగించాలని మునిగిల రామారావు కోరారు.ఈ కార్యక్రమం లో వీరితోపాటు చేరిన వారు ,జీడిగుంట బుల్లబ్బాయి, దొడ్డి మల్లన్న, మునిగల పద్మ. మునిగల సాయి. శ్రీనివాస్ గోపాలకృష్ణ. హరి. బట్ట సీతమ్మ. వాసంతి. తదితరులు చేరారు. ఈ చేరిక కార్యక్రమంలో. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు జిల్లా కార్యవర్గ సభ్యులు అడ్డగర్ల తాతాజీ. మండల కార్యదర్శి నూప పోతయ్య. సహాయ కార్యదర్శి లు, కోటి ముత్యాలరావు. చల్లా లక్ష్మీనారాయణ. పాలంచ రామారావు. పాలెం సత్యనారాయణ. ఆంద్రు వామనరావు. కోడి రెక్కల రాజారావు. ఆవుల వెంకట్ రెడ్డి. మునిగల శ్రీనివాస్. గోపాలకృష్ణ. పవన్. హరిబాబు. వసంత్. ప్రశాంత్. గణేష్ తదితరులు పాల్గొన్నారు




## ఓటర్ జాబితాలో అభ్యంతరాలు తెలియజేయండి



**జూలూరుపాడు,ఆగష్టు 28(ప్రజాజ్యోతి ):** జూలూరుపాడు మండల అభివృద్ధి అధికారి తాళ్లూరి రవి, గ్రామపంచాయతీ ఓటర్ల ముసాయిదా మరియు పోలింగ్ స్టేషన్ల జాబితా 24 గ్రామపంచాయతీలలో ప్రదర్శించనైనది , ఈ ఓటర్ల జాబితాపై పోలింగ్ స్టేషన్ లపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే లిఖితపూర్వకంగా ఈనెల 28 నుండి ఆగస్టు 30 లోపు సదరు గ్రామపంచాయతీలలో లేదా మండల కేంద్రంలో తెలుపవలసిందిగా కోరుతున్నారు.

## ప్రజాసమస్యలను పరిష్కరించండి - ఎమ్మెల్యే పాయంకు సీపీఎం వినతి




**బూర్గంపహాడ్, ఆగష్టు 28 (ప్రజా జ్యోతి ):** పారిశ్రామిక ప్రాంతం సారపాకలో నెలకొన్న ప్రజాసమస్యలను పరిష్కరించాలని సీపీఎం ఆధ్వర్యంలో నాయకులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు గురువారం వినతిపత్రం అందజేశారు. బూర్గంపహాడ్ మండల పర్యటనకు వచ్చిన ఆయన్ను సీపీఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రం ఆయనకు ఇచ్చి సమస్యలు వివరించారు. సారపాక సుందరయ్యనగర్లో మేడే కాలనీలో సీసీ రోడ్లు వేయలేదని, అక్కడ సీసీ రోడ్లతో పాటు డ్రైనేజీలు, మంచినీరు, కరెంటు తదితర సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ సమస్యలను పంచాయతీ ఈవో, పంచాయతీరాజ్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లామని ఎమ్మెల్యేకు ఇచ్చిన వినతిలో పేర్కొన్నారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే సమస్యలను పరిష్కరించి సీసీ రోడ్లు వేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు అబిదా, బత్తుల గోపాలరావు, నాగమణి, చంద్ర, శ్రీదేవి, సుజాత, బత్తుల ద్రౌపతి, రాధ, లక్ష్మి, రేణుక, కుమారి, దుర్గ పాల్గొన్నారు.

# యూరియా అందించాలని రైతుల ధర్నా

- స్పందించిన ఎమ్మెల్యే
- యూరియా ఇబ్బందులు లేకుండా చూడాలి



**ఇల్లెందు, ఆగస్ట్ 28, ప్రజాజ్యోతి:** రైతులకు యూరియా అందించాలని గురువారం రైతులు స్థానిక ప్రభుత్వ వైద్యశాల వద్ద ధర్నా చేపట్టారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య వెంటనే అక్కడికి చేరుకొని అందరిని సమీపంలోని మార్కెట్ యార్డ్ కు తీసుకువెళ్లారు. రైతులందరికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా యూరియా అందించాలని అక్కడ అధికారులకు ఆదేశించారు. పట్టా బుక్ ద్వారా ప్రతి ఒక్కరికి యూరియా సరఫరా చేయాలని తెలిపారు. రైతులు తమ తమ ప్రాంతాలలో అందించే యూరియా కేంద్రాలలోనే యూరియా తీసుకోవాలన్నారు. రైతులు ఎవరు ఇబ్బంది పడొద్దని అందరికీ యూరియా అందుతుందని పేర్కొన్నారు. అధికారులు దగ్గర ఉండి యూరియా అందరికి అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ లాల్ చంద్, ఏఓ సతీష్, మార్కెట్ కమిటీ గ్రేడ్ 3 సెక్రటరీ నరేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, పిఏసీఎస్ చైర్మన్ మెట్ల కృష్ణ, సీఐ తాటిపాముల సురేష్, ఎస్ఐ హసీనా, సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు సాంబమూర్తి, మండల రాము, భోళ్ల సూర్యం, గందె సదానందం, చిల్లా శ్రీనివాస్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు వెంటనే యూరియా అందించాలి



**ఆళ్ళపల్లి. ఆగస్టు28. ప్రజా జ్యోతి:** ఆళ్లపల్లి మండల తహసిల్దార్ కార్యాలయం ముందు గురువారం రాష్ట్ర రైతు సంఘం పిలుపుమేరకు సిపిఐ పార్టీ మరియు రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి కొమరం హనుమంతరావు అధ్యక్షతన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు ఎల్లయ్య మాట్లాడటం జరిగింది.రైతులకు సరిపడా యూరియాను వెంటనే అందించాలని రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి వీడి.రాష్ట్రానికి సరిపడా యూరియాని కేంద్ర ప్రభుత్వం వెంటనే పంపించాలి.ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొ న్నవారు.మండల సహాయ కార్యదర్శి ఎస్కె రహీం,మండల కార్యవర్గ సభ్యులు కుంట సహదేవ్, రేసు సురేందర్,మద్దెల వెంకటేశ్వర్లు తాళ్లపల్లి శ్రీను, తాళ్లపల్లి రమేష్, తాళ్లపల్లి సాయన్న, బొమ్మల నారాయణ, అరేం రామకృష్ణ, వజ్జా వసంతరావు వజ్జ కళ్యాణ్ వజ్జ రమేష్ ఆదినారాయణ, కోరం రంగయ్య,ఎల్లబోయిన నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## గణేషునికి ఐటీడీఏ పీవో పూజలు



**భద్రాచలం, ఆగస్టు 28, ప్రజాజ్యోతి:** ఐటీడీఏ సముదాయంలో ఏర్పాటు చేసిన వరసిద్ధి వినాయక మండపంలో భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ బుధవారం వినాయకచవితి సందర్భంగా కుటుంబసభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఐటీడీఏ కార్యాలయ ఉద్యోగులు నివాసముండే సముదాయాల్లో నవరాత్రి ఉత్సవాలను నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. తొలిపూజలు అందుకునే వినాయకుడు విఘ్నాలను తొలగించే దేవుడని, విజయాలను ప్రసాదించే దైవమని పేర్కొన్నారు. కుటుంబసభ్యులతో కలిసి వినాయక పూజలు నిర్వహించి తొలుత నూతనంగా నిర్మించిన ఐటీడీఏ ఉద్యోగుల సామూహిక నివాస వేదికను ప్రారంభించారు. 9 రోజుల పాటు వినాయక మండపంలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ హరీష్, టీఏ శ్రీనివాస్, ట్రైబల్ వెల్ఫేర్ పర్యవేక్షకులు వెంకటస్వామి, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ పర్యవేక్షకురాలు ప్రమీలబాయి, సురేష్, జూమ్లాల్, కల్యాణ్, మాధవి, స్వరూప, విజయ, విజయలక్ష్మి, కళావతి, సీతమ్మ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి ఆలయానికి పూజల నిమిత్తం రూ.3.52వేలు వితరణ



**భద్రాచలం కల్చరల్ , ఆగస్టు 28, ప్రజాజ్యోతి:** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో నిత్య పూజలు, విశేష పూజల నిమిత్తం భక్తులు రూ.3.52లక్షలు వితరణ చేశారు. హైదరాబాద్ రంగారెడ్డి జిల్లా కూకట్ పల్లి వివేకానందనగర్ కాలనీకి చెందిన నాయినేని కృష్ణారావు, కౌసల్య దంపతులు ఈ వితరణను ఆలయ ఈవో రమాదేవికి అందజేశారు. తొలుత ఆలయంలో పూజలు నిర్వహించగా అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

## పొంగిపొర్లుతున్న వాగులను పరిశీలించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్.

- లోతట్టు నీట మునిగిన పంట పొలాలు.



**జూలూరుపాడు, ఆగస్టు 28( ప్రజా జ్యోతి):** జూలూరుపాడు మండలంలోని బేతాళ పాడు పెద్దవాగు పాపకొల్లు జూలూరుపాడు మధ్య లో గల తుమ్మల వా గులు ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు పొంగిపొరడంతో రాకపోకకు అంతరాయం కలుగుతుంది. ఈ రెండు బ్రిడ్జిలు కూడా చాలా లో లెవెల్ కావడంతో చిన్న వర్షాలకు సైతం పొంగి పొరలి ప్రవహిస్తుంటాయి ఈ క్రమంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పెద్దవాగు తుమ్మల వాగులు పొంగి పొరలడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పొంగిపొర్లుతున్న తుమ్మల వాగును పంట పొలాలను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన లో లెవెల్ బ్రిడ్జిలు నిర్మించి చాలా సంవత్సరాలు కావస్తున్నందున హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాల్సిన అవసరం ఉందని అందుకు తగిన ఏర్పాట్లు చేయిస్తానని చెప్పారు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని లోతట్టు ప్రాంతాల వాళ్లు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు జూలూరుపాడు ఎమ్మార్వో మరియుఎంపీడీవో తాళ్లూరి రవి,సి.ఐ శ్రీలక్ష్మి ఎస్సై రవిలు ఉద యం నుంచి పొంగిపొర్లుతున్న తుమ్మల వాగును పెద్దవాగులను పరిశీలించి అక్క డ ప్రజలను అప్రమత్తం చేశారు పోలీస్ పర్యవేక్షణలో రాకపోకలను సాగించారు.

## ఇన్ ఫార్మర్ నెపంతో ఉపాధ్యాయుని హత్య



**చర్ల, ఆగష్టు 28: (ప్రజా జ్యోతి ):** తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లాలో మావోయిస్టులు దుశ్చర్యకు పాల్పడ్డారు. పోలీసు ఇన్ఫార్మర్ నెపంతో ఓ ఉపాధ్యాయుడ్ని హత్య చేసిన మావోయిస్టులు సుక్మా జిల్లాలోని సిల్గర్ లో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న లక్ష్మన్ బార్సేను పోలీసు ఇన్ఫార్మర్ నెపంతో మావోయిస్టులు హత్య చేశారు. మృతి చెందిన లక్ష్మన్ మంది మార్కాకు చెందిన వ్యక్తి.ఇతని మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. హత్య వార్త తెలుసుకున్న కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు.సిల్గర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గతంలో కూడా ఇలాంటి ఘటనలు జరగడంతో ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు.

## భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం



**భద్రాచలం కల్చరల్ , ఆగస్టు 28, ప్రజాజ్యోతి :** భద్రాచలం దివ్యక్షేత్రంలోని బేడా మండపంలో అర్చకులు గురువారం స్వామివారికి నిత్యకల్యాణం నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యబలిహరణం, నిత్యహోమాలు, నిత్యపూజలు జరిపారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## యూరియా కొరతను నివారించాలి

- తహాశీల్దార్ కార్యాలయం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా



**బూర్గంపహాడ్, ఆగస్టు 28 (ప్రజా జ్యోతి):** రైతులకు సరిపడా ఎరువులు, యూరియా ఇవ్వాలని, యూరియా కొరతను నివారించాలని సీపీఐ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రమైన బూర్గంపహాడ్ తహశీల్దార్ కార్యాలయం వద్ద నాయకులు ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్కు అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మువ్వా వెంకటేశ్వరరావు(లడ్డా) మాట్లాడుతూ యూరియాను సరఫరా చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని, యూరియా కోసం మండలంలో రైతులు పడుతున్న ఇబ్బందులు ప్రభుత్వాలకు పట్టవా అని ప్రశ్నించారు. రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు యూరియా అమ్మకాలను నివారించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో రైతులకు సరిపడా ఎరువులు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రైతులకు యూరియా సరఫరాలో కొరతను నివారించకపోతే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పేరాల శ్రీనివాసరావు, అలవాల సీతారామిరెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి సబ్కా నాగేశ్వరరావు, మండల సహాయ కార్యదర్శి బాలకృష్ణ, నాగరాజు, రాజేష్, జగ్గయ్య, సుధాకర్, నాగేశ్వరరావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్భా గాంధీ పాఠశాల వసతిగృహం సందర్శించిన అసిస్టెంట్ కలెక్టర్



**బూర్గంపహాడ్, ఆగస్టు 28 (ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని గౌతంపురంలో ఉన్న కస్తూర్భాగాంధీ పాఠశాల వసతిగృహాన్ని జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సౌరబ్ శర్మ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. వసతిగృహంలో రిజిస్టర్లను తనిఖీ చేసి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరాతీశారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా... నాణ్యమైన భోజనం అందిస్తున్నారా, విద్యా బోధన మంచిగా చేస్తున్నారా తదితర వాటిని అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలని సూచించారు. హాస్టల్ విద్య, ఇతర సౌకర్యాలపై స్పెషలాఫీసర్ సుశీలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సారపాకలో బ్రిడ్జి సమీపంలో డివైడర్ను పరిశీలించి మొక్కలు నాటించాలని సూచించారు.

## న్యాయమూర్తుల సంఘం కో-ఆప్షన్ ఎగ్జిక్యూటివ్ సభ్యునిగా మండా వెంకటేశ్వరరావు



**భద్రాచలం ,ఆగష్టు 28,ప్రజాజ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం కు చెందిన శ్రీ మండా వెంకటేశ్వర రావు తెలంగాణ న్యాయమూర్తుల సంఘం కో-ఆప్షన్ ఎగ్జిక్యూటివ్ సభ్యునిగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి జిల్లా జడ్జిగా కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు.ఈ ఎన్నిక మండా వెంకటేశ్వరరావు న్యాయ రంగంలో ప్రదర్శించిన అపార అనుభవం, నిబద్ధత , సేవలకు లభించిన గుర్తింపుగా భావించాలి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం వాసిగా, తెలంగాణ రాష్ట్ర న్యాయమూర్తుల సం ఘం లో ఆయన ప్రాతినిధ్యం వహించడం జిల్లాకు గర్వకారణం.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న న్యాయమూర్తుల సంక్షేమం, వృత్తిపరమైన అభివృద్ధికి సంబంధించిన అంశాలపై ఈ సంఘం కృషి చేస్తుంది. ఈ నూతన బాధ్యతల్లో ఆయన తన అనుభవంతో సంఘం లక్ష్యాలను సాధించడంలో కీలక పాత్ర పోషిస్తారని ఆశిస్తున్నారు. తెలంగాణ న్యాయ వ్యవస్థలో ఆయన సేవలు మరింత విస్తృతం కావడం శుభపరిణామం.భద్రాచలం వాసి మండా వెంకటేశ్వర రావు తెలంగాణ న్యాయమూర్తుల సంఘం ఎగ్జిక్యూటివ్ సభ్యునిగా ఎన్నిక కావడం మన భద్రాచలం కు గర్వకారణమని భద్రాచలం బార్ ప్రెసిడెంట్ కోట దేవదానం హర్షం వ్యక్తం చేసారు.

## యూరియా కొరతతో రైతుల ఆందోళనలు – సీపీఐ డిమాండ్



**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 28, ప్రజాజ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండల వ్యాప్తంగా యూరియా కొరత రైతులను తీవ్రంగా వేధిస్తున్నది. గ్రామాల్లో రైతులంతా పనులు మాని గంటల తరబడి క్యూలో నిలబడాల్సి వస్తున్నది. కుటుంబమంతా క్యూలో నిల్చున్నా యూరియా దొరుకుతుందా లేదా అన్న అనుమానంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కొన్నిచోట్ల చెప్పులు, మరికొన్ని చోట్ల పాస్‌పుస్తకాలు లైన్‌లో పెట్టి వంతు వచ్చినప్పుడు యూరియా తీసుకెళ్తున్నారు. ఎమ్మార్పీకే యూరియాను తప్పనిసరిగా విక్రయించాలని, లేకపోతే తీవ్ర చర్యలు తప్పవని సీపీఐ మండల అధ్యక్షుడు ఊకె నారాయణ హెచ్చరించారు. ఏవో వ్యవసాయ కార్యాలయంలో ఎరువుల దుకాణ యజమానులతో చర్చించి, రైతులకు నేరుగా అమ్మకాలు జరిగేలా సిబ్బందిని ఉంచాలని ఆయన సూచించారు. రైతు సేవా కేంద్రాల్లోనే యూరియా అందిస్తే ఎమ్మార్పీకే దుకాణాలు కూడా కొనుగోలు చేస్తాయని రైతులు అభిప్రాయపడ్డారు. పురుగుల మందుల షాపుల్లో యూరియా, డీఏపీ ధరలు నియంత్రణలో లేకుండా వ్యాపారుల దెబ్బకు మండుతున్నాయని రైతులు వాపోతున్నారు. యూరియా బస్తా 266 రూపాయలు కాగా, బహిరంగ మార్కెట్లో 350–375 రూపాయలకు విక్రయిస్తున్నారు. డీఏపీ బస్తా 1,350 ఉండగా 1,550 వసూలు చేస్తున్నారని వారు తెలిపారు. రైతు సేవా కేంద్రాలు, సహకార సంఘాల్లో యూరియా నిల్వలు లేకపోవడం, యూరియా పక్కదారి పడుతున్నా చర్యలు తీసుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. దీంతో పంటలకు అవసరమైన యూరియా అందకపోవడంతో దిగుబడులు తగ్గిపోతున్నాయని, అప్పుల ఊబిలో పడిపోతామన్న భయంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం వాగ్దానం చేసిన 10 లక్షల మెట్రిక్ టన్నులలో ఇప్పటివరకు కేవలం 5.32 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే రాష్ట్రానికి సరఫరా చేయడంతో, యూరియా కొరత మరింత తీవ్రతరమైందని సీపీఐ మండల అధ్యక్షుడు పేర్కొన్నారు. తక్షణమే కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు స్పందించి సరిపడ యూరియా అందించడంతో పాటు, పంపిణీలో అవినీతి, దళారీ వ్యవస్థను అరికట్టి ప్రతి రైతుకు యూరియా అందేలా చర్యలు తీసుకోవాలని, పూర్తి సబ్సిడీతో ఎరువులు, పురుగుమందులు, వ్యవసాయ పరికరాలు అందించాలని ఎఐకెఎస్ పిలుపుమేరకు సీపీఐ పార్టీ వినతిపత్రం సమర్పించింది. ఈ కార్యక్రమంలో సీపీఐ కార్యకర్తలు పలగని చెన్నారావు, సున్నం ఎర్రయ్య, తానం నారాయణ, వేముల వెంకటేశ్వర్లు, పెద్దగొండ్ల వెంకటేశ్వర్లు, పోతురాజు వెంకన్న, సున్నం సావిత్రి, సున్నం రాందాస్, పలగని రామకృష్ణ పాల్గొన్నారు.

## యూరియా కొరతను తీర్చండి

- సయ్యద్ సలీమ్ ..సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు



**అశ్వారావుపేట, ఆగస్టు 28, ప్రజాజ్యోతి:** కేంద్ర ప్రభుత్వానికి రైతుల పట్ల అలసత్వం తగదని,వారికి అవసరమైన యూరియా కొరతను వెంటనే తీర్చాలని సిపిఐ, ఏఐకేఎస్ ఆధ్వర్యంలో తాహాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి తహసిల్దార్ రామకృష్ణకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సయ్యద్ సలీమ్ మాట్లాడుతూ ప్రస్తుతం రైతులకు అవసరమైన పంటలకు యూరియా అందించలేని పరిస్థితుల్లో ఉన్నామని ఏప్రిల్ నుండి ఆగస్టు మధ్యకాలంలో కేంద్ర ప్రభుత్వం కేటాయించిన సుమారు మూడు లక్షల టన్నుల యూరియా రాష్ట్రానికి రాలేదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలుపుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ తీరుపై రైతులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని వెంటనే వారికి అవసరమైన యూరియను అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. బయట ప్రైవేటు వ్యాపారులు బస్తాకు 70% అదనంగా వసూలు చేస్తూ రైతులను దోచుకుంటున్నారన్న ఆరోపణల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి వారిని కఠినంగా శిక్షించాలన్నారు. రామగుండం ఎరువుల కర్మాగారాన్ని మన రాష్ట్ర రైతులకు అవసరమయ్యే ఎరువులను తయారు చేసేందుకు సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు గండిన రామకృష్ణ మండల రైతు సంఘం నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక భక్తులకు .. వినూత్న సందేశం

- నవరాత్రుల్లో యువత సన్మార్గంలో నడిచేందుకు భద్రాద్రి పోలీసుల నవమార్గదర్శకాలు
- యువత చెడు అలవాట్లకు చేరమ గీతం పాడాలి.
- భక్తికి ముక్తి కి ఇదే సరైన సమయం
- స్వతంత్రద్యమంలో జాతీయ ఐక్యతను పెంచడంలోను కీలకపాత్ర
- ఆనాటి ఉద్యమమే ఆదర్శంగా యువత స్ఫూర్తిని పొందాలి.




**కొత్తగూడెం క్రైమ్, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి):** వినాయక చవితి ఉత్సవాలు ప్రతీ ఏటా ఊరూ, వాడ, చిన్నా, పెద్దా తారతమ్యం లేకుండా ప్రజలందరిని ఒకే వేదికపైకి తీసుకువొస్తాయి. ఈ తొమ్మిది రోజులు లంబోదరుడి ఆశీస్సులు పొంది తమజీవితల్లో వెలుగులు నింపాలని భక్తిప్రపతులతో పూజలు నిర్వహిస్తారు భక్తులు. ఈ నవరాత్రుల్లో పూజలు, ఊరేగింపులు మాత్రమే కాదు.. సామాజిక భాద్యతకు, ఐక్యతకు, సత్సంకల్పానికి, సమజాభివృద్ధికి, చెడుమార్గాల నిర్మూలనకు నాంది పలకాలని, నాటి స్వాతంత్రద్యమంలో జాతీయ ఐక్యతను పెంచడంలోను కీలకపాత్ర పోశించిన వినాయక ఉత్సవాలను ఆదర్శంగా తీసుకొని ప్రస్తుత సమాజానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు ఓ వినుత్నమైన సందేశాన్ని ప్రజలకు సూచించారు. ఈ ఉత్సవాల్లో ఎక్కువగా పాల్గొనే యువత, ప్రజలు పోలీసు వారి నవసూచనలు పాటిస్తే వారి జీవితాల్లో నవ మార్గదర్శకాలుగా మిగిలిపోతాయని, ఇది వారికి ఒక పాఠమని పోలీసులు స్పష్టం చేశారు.

### స్వాతంత్రద్యమంలో జాతీయ ఐక్యతను పెంచడంలో వినాయక చవితి కీలక పాత్ర :

వినాయక చవితి వేడుకలు కుల, వర్గ భేదాలు లేకుండా ప్రజలందరినీ ఒకచోట చేర్చి, సామాజిక ఐక్యతను, స్వతంత్రద్యమ స్ఫూర్తిని ప్రజల్లో నింపేందుకు ఆనాడు వేదికగా పనిచేసింది. బాలగంగాధర్ తిలక్ ఈ పండుగను ప్రజల్లో జాతీయ స్ఫూర్తిని, ఐక్యతను పెంపొందించడానికి ఉపయోగించుకున్నారు. ఆయన ఈ వేడుకలను సామూహికంగా నిర్వహించడం ద్వారా, ప్రజలలో దేశభక్తిని రగిలించారు. ఈ పండుగ కేవలం మతపరమైన వేడుక మాత్రమే కాకుండా, బలం, ఐక్యతకు ఒక సాంస్కృతిక చిహ్నంగా మారింది. నాటిస్ఫూర్తి తో నేటివరకు "వినాయక నవరాత్రులు సమాజం కలిసికట్టుగా జరుపుకుంటూ, ఐక్యంగా ఉండేందుకు దోహదపడుతున్నాయి. ఈ ఐక్యతను స్ఫూర్తి పొంది పోలీస్ శాఖ వారి నవ మార్గదర్శకాలను పాటిస్తూ యువత, ప్రజలు చేడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, సమజాభివృద్ధికి తోడ్పడలని, నేటి నుండే ఈ 9 పనులను పాటించాలని జిల్లా పోలీసులు పిలుపునిచ్చారు.

### జిల్లా పోలీసుల సందేశం:

- 1. సైబర్ మోసాల పై అవగాహన పెంచుకోండి.
- 2. సైబర్ నెరాలపై అవగాహన కల్పించండి.
- 3. ట్రాఫిక్ రూల్స్ పాటిస్తామని ప్రతిజ్ఞ చేయండి.
- 4. డ్రగ్స్ జోలీకి వెళ్ళమని మాటివ్వండి.
- 5. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో మీ పాత్ర పోషించండి.
- 6. లక్ష్యాలని నిర్దేశించుకోండి. ఏకాగ్రత పెంచుకోండి.
- 7. బెట్టింగ్ యాప్స్ జోలికి వెళ్ళకండి.
- 8. మహిళలపట్ల గౌరవం ప్రదర్శించండి.
- 9. బహిరంగ ప్రదేశాల్లో తోటివారికి ఇబ్బంది కలుగకుండా ప్రవర్తించండి.

## కోతుల బెడదను అరికట్టాలి



**ఇల్లందు, ఆగస్ట్ 28, ప్రజాజ్యోతి:** ఇల్లందు పట్టణంలో సంచరిస్తున్న కోతుల బెడదను అరికట్టాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కె. సారయ్య మాట్లాడుతూ పట్టణంలో కోతుల సంచారం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇంట్లో పనులు చేసుకోవాలన్న, వ్యక్తిగత పనుల నిమిత్తం మార్కెట్ కు వెళ్లి ఇంటికి వచ్చేంతవరకు భయం భయంగా వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి కోతుల బెడదను అరికట్టాలని కోరారు. స్పందించిన కమిషనర్ ఈ వారం రోజుల్లో కోతులను పట్టేందుకు టెండర్ ప్రక్రియ ప్రారంభించడం జరుగుతుందని తెలిపార న్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, బంధం నాగయ్య, సిపిఐ ఇల్లందు పట్టణ మండల కార్యదర్సు లు బాస శ్రీనివాస్, బొప్పిశెట్టి సత్యనారాయణ, సిపిఐ నాయకులు ఉడుత ఐలయ్య, జె. మోజేసే, నిమ్మల రాము, ఆలెం రాఘవేందర్రావు, బొల్లి కొమరయ్య, దారావత్ రాందాస్, కల్తీ రామ్మూర్తి, కొత్తపెల్లి సాంబమూర్తి, కే పీరయ్య, కే రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంక్ పైప్ లైన్ లికేజీ పాటించుకోని అధికారులు

**పాల్వంచ(రూరల్), ఆగష్టు 27, ప్రజాజ్యోతి:** మండల పరిధిలో నిసూరారం గ్రామపంచాయితీలో మిషన్ భగీరాదా వాటర్ ట్యాంక్ పైప్ లైన్ పగిలిన పాటించుకొని అధికారులు,గ్రామ ప్రజలు నీళ్లు లేక అవస్థలు పడుతున్నామా అన్ని మోరపెట్టుకుంటునారు.వర్షాకాలం కావున ప్రజలు విష జ్వరాల బారిన పడే అవకాశం ఉంది.కాబట్టి అధికారులు తక్షణమే స్పందించి వాటర్ లీక్ లేకుండా చూడాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.



## ప్రభుత్వ వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే

- -వార్డులలో రోగులకు అందుతున్న వైద్యంపై ఆరా



**ఇల్లెందు, ఆగస్ట్ 28, ప్రజాజ్యోతి:** ఇల్లెందు ప్రభుత్వ వైద్యశాలను ఎమ్మెల్యే కోరం కనకయ్య గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులతో వైద్యం కోసం వచ్చిన రోగులకు అందుతున్న వైద్యంపై నేరుగా వార్డుల్లో రోగులను అడిగి తెలుసుకున్నారు. వైద్యం కోసం వచ్చిన చంటిపిల్లల తల్లులను, వృద్ధులను ఎమ్మెల్యే పలకరిస్తూ వైద్యశాల మొత్తం పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడుతూ సీజనల్ వ్యాధులతో వైద్యశాలకు వచ్చే ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యం అందించాలని తెలిపారు. వైద్యశాలకు వచ్చే రోగులతో ప్రేమతో పలకరించాలని వైద్యశాలలో కొందరు నర్సులు రోగుల పట్ల సహనం కోల్పోయి ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. వైద్యులు సమయానికి విధులకు రావాలని, రోగుల పట్ల మర్యాదగా నడుచుకోవాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని, అలా చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. వైద్యశాల ఆవరణను పరిశుభ్రతగా ఉంచాలని, పిచ్చి మొక్కలను తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల సూపరిండెంట్ హర్షవర్ధన్ వైద్యులు రామ్ నివాస్, కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, మండల రాము, బోళ్ళ సూర్యం, చిల్లా శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.



# భక్తి తాళ నృత్యం – ప్రతి ఉత్సవంలో భక్తులు నేర్చుకుని పాల్గొనాలని జిల్లా కలెక్టర్ పిలుపు

- **అలరించిన భక్తి–తాళ నృత్యం**



**భద్రాచలం ,ఆగష్టు28,ప్రజాజ్యోతి :** జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి. పాటిల్ సూచన మేరకు ఈ నృత్యాన్ని స్వచ్ఛందంగా నేర్చుకొని, వినాయక చవితి సందర్భంగా భద్రాచలంలోని బస్టాండ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపంలో ప్రదర్శించినందుకు కళాకారులను, యువతను అభినందించారు. భక్తి భావనను ప్రేరేపించడం, యువతలో సాంప్రదాయ విలువలను పెంపొందించడం కోసం భక్తి తాళ నృత్యం దోహదపడుతుందని కలెక్టర్ తెలిపారు. పావలి నృత్యం,మహారాష్ట్ర వార్కరి సంప్రదాయంలోని టాళ్ –మృదంగ జుగల్బంది ఆధారంగా ఉన్న ఈ నృత్యాన్ని జిల్లాలోని యువత, కళాకారులు కలెక్టర్ సూచన మేరకు స్వచ్ఛందంగా నేర్చుకుంటున్నారు. భద్రాచలంలోని మండపంలో వినాయక చవితి సందర్భంగా బుధవారం ఈ నృత్యం ప్రదర్శించగా, కలెక్టర్ శ్రీ జితేష్ వి. పాటిల్ ప్రత్యక్షంగా పాల్గొని పూజలు చేసి భక్తులతో కలిసి భజన కార్యక్రమంలో పాల్గొని పావలి నృత్యాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భద్రాద్రి మహారాజ్ వినాయక భక్తి మండలి లో ప్రదర్శించిన భక్తినాట్యం మహారాష్ట్ర సాంప్రదాయం కాదని దేశం యొక్క సాంప్రదాయ నృత్యమని, వినాయక చవితి పండుగ దేశ సంస్కృతి సాంప్రదాయాలను పెంచడానికి ఇటువంటి కళాత్మకమైన నృత్యాలు శరీరం మొత్తం కదలికలై ఎక్సర్సైజ్ చేసినట్లు అవటమే కాక మన శరీర ఆరోగ్య పరిరక్షణకు ఎంతో ఉపయోగపడుతుందని దీనివలన ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉంటాడని అన్నారు. భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి సన్నిధిలో ఇకపై ప్రతి ఉత్సవంలో ఈ నృత్యం కొనసాగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అందరూ స్వచ్ఛందంగా నేర్చుకుని భక్తిశ్రద్ధలతో దీనిని కొనసాగించాలని, ముఖ్యంగా యువత ఈ మార్గంలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తద్వారా భావితరాలకు సంప్రదాయాలపై, భక్తిశ్రద్ధలపై మక్కువ పెరుగుతుందని" పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి మహారాజ్ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు

## ఘనంగా వినాయక విగ్రహ ప్రతిష్ట పూజలు

**ఆళ్ళపల్లి, జూలై 28, ప్రజాజ్యోతి:** బుధవారం వినాయక చవితిని పురస్కరించుకొని ఆళ్ళపల్లి మండల మర్కోడు గ్రామ పంచాయతీ లో రామాలయం వద్ద ఏర్పాటు చేసినటువంటి మండపంలో వినాయక విగ్రహ దాత గుండు నరేందర్. ఉపేంద్ర దంపతులు. బొడ్రాయి సెంటర్లో విగ్రహదాతలు తాళ్లపల్లి రామూర్తి.ఇందిరా దంపతులు.అంబేద్కర్ కాలనీలో విగ్రహదాతలు దొడ్డి రాము. మమత. నిర్వహించునున్నట్లు గ్రామ కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతిష్టాచార్యులు కోనేటి వినయ్ చార్యులు ఆధ్వర్యంలో మంగళ వాయిద్యాలతో గ్రామంలో తోరణాల అలంకరణ, గణపతి పూజ. తీర్థ ప్రసాదం. కంకణ ధరణం. వినాయక ప్రతిమను మండపం లో అధిక భక్తుల నడుమ కమిటీ సభ్యుల వినాయక మండపం లో ప్రతిష్ట నిర్వహించడం జరిగింది







## బషీర్ బాగ్ పోరాటంలో అమరులైన వీరులకు జోహార్లు



**దమ్మపేట,ఆగష్టు 28 (ప్రజాజ్యోతి) :** సిపిఎం పార్టీ దమ్మపేట మండల కమిటీ ఆధ్వర్యంలో బషీర్బాగ్ డే కార్యక్రమాన్ని పార్టీ కార్యాలయం సుందరయ్య భవనంలో జరిపారు, పెరిగిన విద్యుత్ ఛార్జీల కోసం 2000 వ సంవత్సరంలో బషీర్ బాగ్ లో పోరాటం చేసిన అమర వీరులు సత్తెనపల్లి రామకృష్ణ,విష్ణువర్ధన్ రెడ్డి ,బాలస్వామి చిత్రపటాలకు మండల సీనియర్ నాయకులు దొడ్డ లక్ష్మీనారాయణ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు,ఈ కార్యక్రమములో మండల కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ 2000 వ సంవత్సరంలో ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కాలములో విపరీతంగా పెరిగిన విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా మిత్రపక్షాల ఆధ్వర్యంలో మహత్తరమైన పోరాటం జరిగి 25 సంవత్సరాలు పూర్తయిందని, ఆపోరాట సమయములో హైదరాబాదులో బషీర్బాగ్ ప్రాంతంలో పోలీసులు జరిపిన కాల్పులలో సత్తెనపల్లి రామకృష్ణ ,బాలస్వామి,విష్ణువర్ధన్ రెడ్డి ప్రాణాలర్పించారు.ఆ పోరాటం తర్వాత విద్యుత్ ఛార్జీలు పెంచడానికి ప్రభుత్వాలు సాహసం చేయలేదని, రైతులకు వ్యవసాయానికి ఉచిత విద్యుత్ వచ్చేందుకు ఈ ఉద్యమం ఎంతగానో తోడ్పడిందని,ఆ ఉద్యమలో పోరాడి అమరులైన వీరులకు ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు కొప్పుల శ్రీనివాసరావు, కొలికిపోగు శ్రీనివాసరావు,సిహెచ్ బ్రహ్మయ్య, మురహరి రఘు, తోడెం పవన్ కుమార్, కానూరు ప్రసాద్ ఉన్నారు.

## ప్రధాన రహదారిపై నేలకొరిగిన భారీ వృక్షం

- **స్పందించిన పోలీసులు... ప్రయాణికులకు తప్పిన ఇక్కట్లు**



**అశ్వారావుపేట, ఆగస్టు 28, ప్రజాజ్యోతి:** నియోజకవర్గ వ్యాప్తంగా వర్షాలు అధికంగా కురుస్తుండటంతో పలుచోట్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కుక్కునూరు అశ్వారావుపేట ప్రధానరహదారిలో నందిపాడు గ్రామం వద్ద వర్షాలకు పెద్ద వృక్షం రహదారికి అడ్డంగా విరిగిపడింది దీంతో భద్రాచలం నుండి అశ్వారావుపేట మీదుగా ఇతర ప్రాంతాలకు వెళ్ళవలసిన ప్రయాణికుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. సమాచారం అందగానే సిఐ నాగరాజు స్పందించి రహదారికి అడ్డుగా ఉన్న చెట్టును తొలగించేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లు యాయాతి రాజు, రామ్మూర్తి పలువురు పోలీస్ సిబ్బంది ఆర్ అండ్ బి సిబ్బంది పాల్గొన్నారు.

## భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి- ఎమ్మెల్యే జారె

- **ప్రాణ ఆస్తి నష్టం సంభవించకుండా అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి**





**దమ్మపేట,ఆగష్టు 28 (ప్రజాజ్యోతి) :** అశ్వారావుపేట నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ జారె ఆదినారాయణ ఈ రోజు దమ్మపేట మండలం అంకం పాలెం,పట్వారిగూడెం, దమ్మపేట, నెమలిపేట, ఆసన్నగూడెం గ్రామాలలో పర్యటించారు. గత మూడు రోజులుగా తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాల వలన పొంగి ప్రవహిస్తున్న వాగులు, కాలువలు, లోతట్టు ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా సంబంధిత అధికారులను అప్రమత్తంగా ఉండాలని గ్రామాల్లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులు కాపాడటమే ముఖ్యమని అవసరమైతే పరిస్థితులను ముందుగానే అంచనా వేసి సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు.గ్రామాల్లో వర్షపు నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు.విద్యుత్ తాగునీటి సరఫరాలో అంతరాయం రాకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. నియోజకవర్గ ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో సమీపంలోని అధికారులను లేదా ఎమ్మెల్యే కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు...

## కొలువుతీరిన గణనాథులు

- **అనేక రూపాలలో భక్తులను ఆకర్షిస్తున్న గణనాధుని విగ్రహ ప్రతిమలు**
- **భక్తిశ్రద్ధలతో ప్రారంభమైన గణపతి నవరాత్రులు**
- **వినాయకుడిని ఆరాధించడం అంటే ప్రకృతిని పూజించడమే...భరద్వాజశర్మ**



**అశ్వారావుపేట, ఆగస్టు 28, ప్రజాజ్యోతి** నియోజకవర్గంలోని అనేక గ్రామా లలో గణపతి నవరాత్రుల సంద ర్భంగా గణనాథులు కొలువు తీరారు. వినాయకచవితి పర్వదినాన్ని పురస్క రించుకొని శుభ ఘడియలలో ఆయా మండపాల్లో ప్రతిష్ఠించిన గణనాథులు అనేక రూపాలలో భక్తులకు దర్శన మిచ్చి అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో పూజలందుకున్నారు. భక్తులు మండపాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేసి పూజా కార్యక్ర మాలు నిర్వహించారు. నియోజకవర్గ కేంద్రంలో కొలువుతీరి ఉన్న మహిమాన్వితమైన శ్రీ లక్ష్మీగణపతి ఆలయంలో తొమ్మిది రోజుల పాటు భక్తి పాటలు, భజనలు, పూజలు, అన్నదానాలతో నవరాత్రుల కోలాహలం కొనసాగనుంది.

- **వినాయకుడిని ఆరాధించడం అంటే ప్రకృతిని పూజించడమే.....**

లక్ష్మీగణపతి ఆలయం వద్ద ఏర్పాటుచేసిన గణనాయకుని సన్నిధిలో వేద పురోహితులు భరద్వాజ శర్మ గణపతి మహిమను వివరిస్తూ వినాయకుని ఆరాధించడం అంటే ప్రకృతిని పూజించడమేనని పూజలో వినియోగించే మట్టి నుంచి పసుపు, పత్రి అనువణువు మానవుల ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని, భక్తులు ఎంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తే వినాయకుడు వారి విఘ్నాలను అంత త్వరగా తొలగిస్తారన్నారు రు. ప్రకృతిలో లభించే 21 రకాల పత్రిలో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయని వర్షాకాలంలో లభించే ఈ మొక్కల నుంచి మానవులకు వ్యాపించే అనేక ఆరోగ్య సమస్యలను వినాయక పూజతో తొలగించుకోవచ్చన్నారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా. భక్తులు వివిధ మండపాలలో కొలువు తీరిన వినాయకులను దర్శించుకునేందుకు బారులు తీరారు.

## భక్తిశ్రద్ధలతో గణేష్ దీక్షలు

- **60 మంది మాలాదారులతో పూజలు**
- **వేదపండితులు భరద్వాజ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక హోమాలు**



**అశ్వారావుపేట, ఆగస్టు 28, ప్రజాజ్యోతి:** గణపతి నవరాత్రులను పురస్కరించుకొని నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలో ఉత్సవకమిటీ అధ్యక్షులు తోకల హరీష్ గుప్తా సారధ్యంలో 60 మంది భక్తులు గణపతి మాలలు ధరించారు. ప్రముఖ వేద పండితులు భరద్వాజ శర్మ ఆధ్వర్యంలో మాలాదారులు స్వామివారికి ప్రత్యేక పూజలు హోమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఘ్నేశ్వరుని పూజిస్తే ఎటువంటి విఘ్నాలు ఉన్న తొలగిపోతాయని తొమ్మిది రోజులపాటు నిర్వహించనున్న ఈ పూజలలో ప్రతి రోజు లక్ష్మీ గణపతి హోమం తో పాటు అనేకమంది దేవతామూర్తుల అనుగ్రహం కోసం హోమాలను నిర్వహిస్తామన్నారు.